జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక


మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 24-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 319 పేజీలు: 4 వెల : రూ.7




# రిజిస్ట్రేషన్ కార్యాలయాలు.. లంచాల కేంద్రాలు



**శ్రీకాకుళం జిల్లాలో రిజిస్ట్రేషన్లకు రేట్లు ఫిక్స్ * ప్రైవేటు వ్యక్తులదే ఆధిపత్యం * అక్కడ డాక్యుమెంట్ రైటర్లదే హవా * వారు ఎంత చెప్పితే అధికారులకు అంతా * పేరుకే సిటిజన్ చార్టర్, శ్లాబ్ విధానం * ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించడంలో విఫలం**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 23 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రభుత్వ నియంత్రణలో ఉన్నట్టు పైకి కనిపిస్తున్నా, తెర వెనుక మాత్రం ప్రైవేటు వ్యక్తుల అక్రమ సామ్రాజ్యమే నడుస్తోంది. ఇక్కడ ప్రతి పనికీ ఒక ధర నిర్ణయించబడి, సామాన్యులు వేలంపాటలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. అధికారుల నిష్క్రియాపరత్వం ప్రజలకు శాపంగా మారింది. ఒక నాన్-క్యాడర్ ఐఏఎస్ అధికారి సైతం తన సర్టిఫికేట్ కోసం అదనపు సొమ్ము చెల్లించాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మార్కెట్ విలువ ధ్రువపత్రానికి కేవలం రూ.50 రుసుము ఉండగా, ఏకంగా రూ.100 వసూలు చేసిన ఘటన సంచలనం సృష్టించింది. అంతేకాదు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి ఒకరు నకలు పత్రం కోసం రూ.400కు బదులు రూ.500 చెల్లించాల్సివచ్చింది. ఇలాంటి ఉదంతాలు జిల్లాలోని ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వసాధారణమైపోయాయి.

"అదనపు డబ్బులు ఇవ్వని వారి పనులు రోజుల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ విధానం అమల్లో ఉన్నప్పటికీ, అవినీతి మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. మ్యుటేషన్ పేరుతోనూ అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ రసీదు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. సిబ్బంది అడిగినంత ముట్టజెప్పిన వారికే పనులు చకచకా అవుతున్నాయని బాధితులు వాపోతున్నారు.

## ఈసీ అంటే ఇక 'ఈజీ' కాదు..

ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ), నకలు పత్రాల కోసం సాధారణంగా రూ.200 నుంచి రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తుండగా, కొన్ని చోట్ల ఇది రూ.500 దాటుతోంది. పెళ్లి రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన రుసుము రూ.250 అయితే, అక్కడ రూ.500 నుంచి రూ.2000 వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రైవేటు పెత్తనం..

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇద్దరు ప్రత్యేక వ్యక్తులు తమ గుప్పిట్లో పెట్టుకుని నడిపిస్తున్నారు. వారి అనుమతి లేకుండా ఏ ఒక్క పని కూడా ముందుకు సాగడం లేదని స్వయంగా అక్కడ పనిచేస్తున్న కొందరు అధికారులు సైతం చెబుతున్న పరిస్థితి. ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు నిర్ణయించడంతో పాటు, భూమి వివరాలు బహిర్గతం కావడం వల్ల కొత్త వివాదాలు తలెత్తుతున్నాయి. కొందరు డాక్యుమెంట్ రైటర్లు చెప్పిందే అక్కడి అధికారులకు వేదం. వారు ఏం చెబితే అదే చేస్తారు. రోజులు ఎన్ని డాక్యుమెంట్లు అవుతాయో చూసి.. సాయంత్రం అయితే ఆ కలెక్షన్లు అంతా ప్రైవేట్ వ్యక్తులే చూస్తుంటారు. రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో ఎవరెవరికి ఎంతెంత వాటా ఇవ్వాలో వారే చూసుకుంటారు. ఉదయం ఖాళీ జేబులతో వచ్చిన అధికారులు, సాయంత్రం ఫుల్ జేబులతో ఇంటికి వెళుతుంటారని కొందరు డాక్యుమెంట్ రైటర్లే చెబుతున్నారు.

## పేరుకే సిటిజన్ చార్టర్!

ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిటిజన్ చార్టర్ కేవలం గోడలకే పరిమితమైంది. "గంటలో ఈసీ ఇస్తామని చార్టర్‌లో రాశారు. కానీ అదనంగా డబ్బులు చెల్లించిన తర్వాతే ఇచ్చారు" అని ఒక వినియోగదారుడు వాపోయాడు. ఈ శాఖలో పేరుకుపోయిన అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోని ప్రైవేటు ముఠాల పెత్తనాన్ని తొలగించాల్సిన తక్షణ అవసరం ఉంది. గతంలో అవినీతి శాఖ అధికారులు నెలకో రెండు నెలలకో రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేసేవారు. ప్రస్తుతం ఆ శాఖ కూడా ఎందుకో గాని మౌనం వహిస్తున్నారని, దీంతో రిజిస్ట్రేషన్‌లో శాఖలోని కొందరు అధికారులు, సిబ్బందితో పాటు డాక్యుమెంట్ రైటర్లు పేట్రేగిపోతున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

---

*** 'పది'లో జిల్లా 14వ స్థానం**
*** 23,219 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**
*** మెరిసిన కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు**
*** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడిన ఉత్తీర్ణత**
*** విద్యార్థులను అభినందించిన యాజమాన్యాలు**

# పదిలో.. బాలికలే ఫస్ట్






**శ్రీకాకుళం, ఏప్రిల్ 23 (వార్త):** పదో తరగతి ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ఈసారి కూడా జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో బాలుర కన్నా బాలికలే ముందంజలో ఉన్నారు. రాష్ట్రస్థాయిలో శ్రీకాకుళం జిల్లా 14వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు 28,176 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 14,287 మంది బాలురు, 13,889 మంది బాలికలు ఉన్నారు. బుధవారం ఫలితాలు విడుదల కాగా.. జిల్లాలో 23,219 మంది ఉత్తీర్ణత సాధించారు. 11,861 మంది బాలికలు, 11,358 మంది బాలురు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 82.41 శాతం ఉత్తీర్ణత లభించింది. జిల్లాలో 19,114 మంది విద్యార్థులు ప్రథమశ్రేణి(ఫస్ట్ క్లాస్)లో పాసయ్యారు. 2,885 మంది సెకెండ్ క్లాస్‌లోనూ, 1,220 మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. ఇక మందస మండలం మఖరజోల గ్రామానికి చెందిన కంచరాన జ్యోషిత పదోతరగతిలో 597 మార్కులు సాధించింది. ఈ ఏడాది కూడా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల హవా సత్తా చాటారు. నారాయణ, చైతన్య తదితర కార్పొరేట్ స్కూళ్లలో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.

## 'నారాయణ' ప్రభంజనం

శ్రీకాకుళం నగరంలోని సూర్యమహాల్ థియేటర్ వెనుకభాగాన ఉన్న నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ టెన్త్ విద్యార్థులు సత్తా చాటారు. జి.శేషగిరి 595 మార్కులు, మధుకేశవనాయుడు 593, అరవల జాగృతి 593, బాణాల గౌతం 592, ఆదితి పాఢి 592, చౌదరి మనీష 591, లిఖిత శరణ్యశ్రీ 591 మార్కులు సాధించారు. ఏడుగురు 590 కన్నా ఎక్కువ మార్కులు, 22 మంది 580పైబడి, 41 మంది 570, 57 మంది 560, 70 మంది 550, 84 మంది 540, 103 మంది 500పైబడి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. వీరిని ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించారు.







# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి


**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 (వార్త):** అన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం సెక్షన్ 12 లో 1 సి అనుసరించి ఒకటవ తరగతిలో ప్రభుత్వం అందిస్తున్న 25% ఉచిత అడ్మిషన్స్ కోసం అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారులు కురమాన అప్పారావు మరియా విశ్వనాథం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ ఉచిత అడ్మిషన్స్ నమోదు కొరకు www.cse.ap.gov.in వెబ్సైట్ లో ఈ నెల 28 నుంచి తే మే 15 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆన్లైన్ నమోదు చేయలేనివారు నేరుగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటన చేశారు. సచివాలయాల్లో,మీసేవ, ఇంటర్నెట్ సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 5 ఏళ్లు నిండి తెల్ల రైస్ కార్డ్ కలిగిన పేద విద్యార్థులు కొరకు ప్రభుత్వం ఈ సౌకర్యం అందిస్తుంది. కావున ప్రతీ పేద విద్యార్థి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఈవోలు కోరారు.

# ప్రభుత్వ నిర్ణయంతో 'మాలి'లకు అన్యాయం

**-డీఎస్సీ దరఖాస్తులో కనిపించని కులం**

**-లబోదిబోమంటున్న అభ్యర్థులు**

**మందస, ఏప్రిల్ 23(వార్త):** ఆ కులం మైనార్టీ.. శ్రీకాకుళం జిల్లాలో చాలా తక్కువ కుటుంబాలున్నాయి. కొంతమంది గుడుల్లో అర్చకత్వం చేసుకుంటుండగా.. మరొకొందరు కూలీ పనులు చేసుకుంటున్నారు. ఇంకొందరు అర్చకుల పేరుతో బిక్షాటన చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఈ కులానికి పెద్ద సమస్య వచ్చింది. ప్రభుత్వ నిర్ణయంతో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. జిల్లాలో మాలి అనే కులం ఉంది. వీరంతా మైనార్టీలుగా గుర్తింపు ఉంది. వీరికి గతంలో బీసీ డి 18 సీరియల్ నంబరుతో కుల ధ్రువీకరణ పత్రాలు అందేవి. మాలిబెర్ గా కేస్ట్ సర్టిఫికెట్లును అధికారులు అందించేవారు. ఇటీవల హటాత్తుగా ఆన్లైన్లో వీరి కులానికి సంబంధించిన వివరాలు కనిపించడంలేదని, దీంతో కుల ధ్రువీకరణ పత్రాల జారీ నిలిచి పోయిందని మాలి కుల పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల డీఎస్సీని ప్రకటించడంతో కొద్దో, గొప్పో చదువుకున్న మాలి కులానికి చెందిన డీఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నాలు చేయడం ప్రారంభించారు. ఈ సైట్లో కూడా తమ కులం చూపించకపోవడంతో తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓసీలో దరఖాస్తు చేసుకుందామంటే అది కూడా సాధ్యపడడంలేదని వారు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ డీఎస్సీకి తాము దరఖాస్తు చేసుకోలేక అవకాశం కోల్పోతామని వారు కన్నీటి పర్యవంతమవుతున్నారు. హటాత్తుగా తమ కులానికి సంబంధించిన వివరాలు నెట్లో ఎలా మాయం అయ్యాయి.. కారణాలు ఏమిటో తెలియక అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీతో పాటు ఇతర అవకాశాలకు


GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT

Application No
CGC011924677566
Date : 16/09/2019

COMMUNITY , NATIVITY & DATE OF BIRTH CERTIFICATE

1.This is to certify that the Sri/Srimathi/Kumari MALI HEMANTH KUMAR S/o / D/o / M/o / F/o / W/o / H/o / C/o Sri. MALI JAYARAM of NARASINGAPURAM village / Town of Mandasa Mandal of Srikakulam District of the State Andhra Pradesh belongs to Mali (Bare)-Sl.No-18(BCD) Community / Caste which is recognized as Backward Class under i)G.O.Ms No.1793, Education, dt.23.09.1970 as amended from time to time .

2.It is certified that the Sri/Srimathi/Kumari MALI HEMANTH KUMAR is a native of MAHADEVIPURAM Locality/Landmark of NARASINGAPURAM village / Town of Mandasa Mandal of Srikakulam District of the State Andhra Pradesh.

3.It is certified that the place of Birth Sri/Srimathi/Kumari MALI HEMANTH KUMAR is of NARASINGAPURAM village / Town of Mandasa Mandal of Srikakulam District of the State Andhra Pradesh.

4.It is certified that the Date of Birth Sri/Srimathi/Kumari MALI HEMANTH KUMAR is 15 Day June Month 1990 Year (in words) One Five - June - One Nine Nine Zero as per the declaration given by his/her ... and as entered in the School records where he/she studied.

కుల ధ్రువీకరణ పత్రాలు లేక నష్టపోతామని వారు పేర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి: జయరాంమాలి, మాలి సంక్షేమ సంఘ నేత**



ఎప్పటి నుంచో రెవెన్యూశాఖ మాలి కులానికి మాలిబేర్ పేరుతో కేస్ట్ సర్టిఫికెట్లును అందిస్తున్నారు. ఇటీవల తమ కులం వివరాలు ఆన్లైన్తో పాటు ప్రభుత్వ వెబ్సైట్లలో కనిపించడంలేదు. చాలా ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించింది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలంటే కులం అవసరం. కానీ, మా కులం వివరాలు వెబ్సైట్లో కని పించడంలేదు. దీంతో తీవ్ర ఆందోళనకు గురవు తున్నాం. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, సమ స్యను పరిష్కరించి, మాలి కులానికి న్యాయం చేయాలి.

# ఘనంగా పుస్తక, ఆంగ్ల భాషా దినోత్సవం



**పలాస, ఏప్రిల్ 23(వార్త) :** మనల్ని తల ఎత్తుకుని చేసేది పుస్తకం అని వాటిని మించిన గొప్ప నేస్తాలు వేరేవి లేవని అలాగే అభివృద్ధి పదంలో ముందుకు పోవాలంటే, గ్లోబల్ గా ఎదిగేందుకు ఆంగ్ల బాషా నైపుణ్యాలు అవసరం అని బ్రాహ్మతుల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్వి రమణ అన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల రచయిత విలియం షేక్స్పియర్ జయంతి, వర్ధంతి సందర్భంగా బ్రాహ్మణతర్లా జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం, ఆంగ్ల బాషా దినోత్సవాలు కలిపి ఘనముగా నిర్వహించారు. ముందుగా విలియం షేక్స్పియర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలుగు, హిందీ, ఆంగ్ల పుస్తక రచయితల 100 ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. స్పెల్ బీ, క్విజ్, కథలు చెప్పడం, ఆత్మ కథ లాంటి పోటీలు ఆంగ్ల భాషలో పెట్టి, అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆంగ్ల ఉపాధ్యాయులు రమణారావు, మధుబాబు, యామిని లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర రావు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, మెహర్ సుధా, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.

# లేబర్ కోడ్, కగార్ ఆపరేషన్ నిలిపేయండి



**పలాస, ఏప్రిల్ 23(వార్త):** కార్మిక వర్గాన్నీ కట్టుబానిసత్వానికి గురి చేసే 4 లేబర్ కోడ్ ల పోరాటాన్నీ తీవ్ర తరం చేయాలని,ఆదివాసిలపై?, వారికి అండగా ఉన్న మావోయిస్టులపై ఆపరేషన్ "కగార్" పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను నిలిపి వేయాలని డిమాండ్ చేద్దాంని, అంతర్జాతీయ కార్మిఖ వర్గ పోరాట దీక్షాదినం 139వ "మేడే" ను చికాగో అమరవీరుల స్ఫూర్తితో వాడ వాడలా జయప్రదం చేద్దాం. మే 1 నుండి కార్ల్ మార్క్స్ జయంతి మే 5 వరకు అన్నీ కార్మీక వాడల్లో,పరిశ్రమల్లో జెండా ఆవిష్కరణ, ర్యాలీలు,సభలను నిర్వహించి విజయవంతం చేయాలని ప్రగతి శీల కార్మిఖ సమాఖ్య పిలుపునిచ్చారు. బుధవారం పలాస మండలంలో బొడ్డపాడు లో అమరుల స్మారక భవనం లో 139వ మేడే కరపత్రాన్ని ప్రజాసంఘాలతో కలసి ఆవిష్కరించారు. నాడు చికాగో అమరుల త్యాగాల స్ఫూర్తితో రోజుకు 8 గంటలు పనిని సాధించుకుంటే నేడు 44 కార్మిఖ చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్లు తెచ్చి ,రోజుకు 12 గంటలకు పెంచి దేశవనరులను, సంపదను కొద్దిమంది కార్పోరేట్లకు దోచి పెడుతున్న పాలక వర్గాల కుట్రలను ఎండగొడుతూ, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుంటూ మెరుగైన సమాజాన్నీ కోరుకుంటూ చికాగో అమరుల స్ఫూర్తితో డిమాండ్ పిలుపునిచ్చారు. పలు డిమాండ్స్: కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమిద్దాం. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి,సమాన వేతనం చెల్లించాలి. కనీస వేతనం రూ. 26,000/-ఇవ్వాలి. విశాఖ ఉక్కుతో పాటు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్నీ ఆపివేయాలి. అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత,పి.ఎఫ్.,ఇ.ఎస్.ఐ.తో పాటు సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలి. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 26,000/- చెల్లించాలి .అధిక పని భారం తో శానిటరీ ఇన్స్పెక్టర్ల వేధింపులు ఆపాలి. పురుషులతో సమానంగా మహిళా కార్మికులకు వేతనాలు చెల్లించాలి. వారిపై లైంగిక వేధింపులు అరికట్టాలి. కేంద్ర హోంశాఖ కొత్తగా తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి. ఆపరేషన్ 'కగార్' వెంటనే నిలిపివేయాలి. ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని ప్రగతిశిత కార్మిఖ సమాఖ్య జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన, అధ్యక్షులు మద్దిల ధర్మారావు,కోశాధికారి, పి కే ఎస్ సభ్యులు దాసరి నారాయణ మూర్తి, మామిడి గణపతి, గూడ మన్మథ, దొక్కరి లక్ష్మణరావు, తామాడ గంగయ్య, మురిపింటి గంగయ్య, దాసరి దానేషు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ లక్ష్యాలను బ్యాంకులు పూర్తి చేయాలి

**పలాస, ఏప్రిల్ 23(వార్త):** ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లను అన్ని బ్యాంకులు పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో టౌన్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కార్పొరేషన్ లోన్లను, డ్వాక్రా సంఘాలు ఋణములు పలు బ్యాంకుల కూడా వారి వారి టార్గెట్లు ప్రకారం పూర్తి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం పరిధి లో గల అన్ని బ్యాంకు బ్రాంచి మేనేజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు పిల్లలకు పరికరాలు



**మందస, ఏప్రిల్ 23(వార్త):** మందస మండలంలోని హరిపురంలో గల భవిత కేంద్రంలో అలిమికో స్వచ్ఛంద సంస్థ తరపున రాష్ట్ర సమగ్ర శిక్ష జిల్లా సమగ్ర శిక్ష మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు పిల్లలకు పరికరాలు అందజేశారు. అసెస్మెంట్ క్యాంపులో మెడికల్ క్యాంపులకు హాజరైనా ప్రత్యేక అవసరాల గల పిల్లలకు వైకల్యం బట్టి నిర్ధారణ చేసి, అలింకో(కాన్పూర్) అందించిన పరికరాలను భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ తరఫున మండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మణరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వీల్ చైర్స్ 6, ట్రై సైకిల్ 3, రొలేటర్స్ 4, స్మాల్ వీల్ చైర్స్ 2, సీపీ చైర్స్ 5, కమోడేట్ చైర్స్ 3, ఎల్బో స్టిక్స్ స్మాల్ 2, బిగ్ 2, చెవిటి మిషన్స్ 5 అందించారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఉమారాజు, సర్పంచ్ పురుషోత్తం, కూటమి ప్రభుత్వ నాయకులు కొర్ల కన్నారావు, గున్నయ్య, స్కూల్ చైర్మన్ సురేష్ కుమార్, మట్ట ఖగేశ్వరరావు బిసి స్కూల్ హెచ్ఎం మల్లేశ్వర రావు , ఐఈడి ఉపాధ్యాయులు కిల్లి ప్రసాదరావు, బమ్మిడి అంబిక, సీజీవి ఉష, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆవులు తరలిస్తున్న వాహనం సీజ్



**కొత్తూరు, ఏప్రిల్ 23 (వార్త):** కొత్తూరు మండలంలోని కుంచాల పేట జంక్షన్ వద్ద పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని కొత్తూరు ఎస్సై ఎం.డి అమీర్ అలీ పట్టుకున్నారు. కొత్తూరు ఎస్సై తన పోలీసు సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా కుంచాల పేట జంక్షన్ వద్ద అక్రమంగా వాహనంలో తరలిస్తున్న 8 పశువులను పట్టుకొని ఆ వాహనానికి సంబందించిన బలద గ్రామానికి చెందిన బోరవెల్లి షణ్ముఖరావు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.అనంతరం పట్టుకున్న ఆ ఎనిమిది పశువులను విజయనగరంలోని గోశాలకు ఎస్.ఐ ఎం.డి అమీర్ అలీ తరలించడం జరిగింది. ఈ అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలియజేశారు.

# అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్‌లో 6 దరఖాస్తులు

**పలాస, ఏప్రిల్ 23(వార్త):** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్‌లో టిడ్కో ఇండ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చాయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. బుధవారం అర్బన్ లే-అవుట్ లలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులు వంటి సమస్యల పై దరఖాస్తు చేసుకొనియున్నారు. మొత్తం 06 దరఖాస్తులు రాగా, వివిధ శాఖాధికారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడి పరిష్కార మార్గాలను సూచించారు. టిడ్కో ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావలసి ఉందని, అందువలన త టిడ్కో ఇండ్ల కొరకై సొమ్మును డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్ తెలియజేశారు. అర్బన్ హౌసింగ్ కి సంబంధించి సొంత స్థలాలలో, లే అవుట్ల లో ఇండ్ల నిర్మాణములు చేయు వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ కార్యాలయం లో సంప్రదించాలని తెలియజేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ధర్మపురంలో సామాజిక భవనానికి స్థల పరిశీలన



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 (వార్త):** ధర్మపురంలో సామాజిక భవనం నిర్మాణం నకు ఎంఎల్ఏ. బి అశోక్ స్థల పరిశీలన చేశారు. మాజీ ఎంపీపీ దక్కత డిల్లీ రావు ధర్మపురం గ్రామ పెద్దలు యువత కమిటీ పరిశీ లించారు. కార్యక్రమంలో డి కామేశ్వరరావు, ఎస్ సహదేవ్, పి హేమరాజు, పైల తులసయ్య, పి.సోమ య్య, పి. బైరాగి, పి. కిరణ్ కుమార్రెడ్డి పాల్గొన్నారు. ఈ సామాజిక భవనం నిర్మాణం కోసం కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఎంపి ల్యాడ్ నిధులు 5 లక్షలు కేటాయించిన సందర్భగా కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు ఎంపి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## 108లో సుఖ ప్రసవం

**మందస, ఏప్రిల్ 23(వార్త):** మందస మండలంలోని కుదుమాసింగి గ్రామానికి చెందిన సవర హీరామణి అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మందస 108 అంబులెన్స్ ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ మర్ల రామచంద్రారెడ్డి హుటాహుటిన కుదుమాసింగి చేరుకున్నారు. హీరామణిని 108లో ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో దారిలో ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువ అయ్యాయి. దీంతో డాక్టర్ల సలహా, సూచనల మేరకు ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ మర్ల రామచంద్రారెడ్డి సమన్వయంతో 108 వాహనంలో కాన్పు చేశారు. మగ బిడ్డకు జన్మనిచ్చిన హీరామణి సురక్షితంగా ఉండడంతో ఆమె కుటుంబ సభ్యులు ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ మర్ల రామచంద్రారెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తల్లి,బిడ్డలను 108 వాహనంలోనే హరిపురం సీహెచ్సీకు తరలించారు.

## మట్టి నమూనాల సేకరణ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 (వార్త):** లోద్దపుట్టి పంచాయతీ పరిధిలో మట్టి నమూనాలు సేకరించే కార్యక్రమం లో మండల వ్యవసాయి అధికారి భార్గవి పాల్గొన్నారు. వచ్చే 2025 ఖరీఫ్ పంట కాలానికి ఇచ్ఛాపురం మండలం లో 662 మట్టి నమూనాలు సేకరణకు రైతు సేవ కేంద్రాలకు లక్ష్యాలు నిర్ణయించారు. రైతులు భూసార పరీక్షలు ఆధారం గా ఎరువులు వాడకం చెయ్యడం వలన పెట్టుబడులు తగ్గుతాయి మరియు దిగుబడులు కూడా పెరుగుతాయి అని సూచించడం జరిగింది. నిరంతరం రైతులను చైతన్యం చేస్తున్నామని పచ్చి రొట్ట, పశువుల పంట సేంద్రీయ ఎరువులు తో సాగు ప్రణాళికలు చేసుకుంటే రసాయన ఎరువులు వినియోగం తగ్గించవచ్చు. క్యూ ఆర్ కోడ్ ఆధారంగా వివరాలు జోడించి పలితాలు కూడా ఆన్లైన్ లో సేకరించుకునే విధంగా వీలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నల్ల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## డాక్టర్ అచ్యుతరావుకు శ్రీకాకుళం బదిలీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 23(వార్త):** ఆంధ్రా మెడికల్ కాలేజ్/కేజీహెచ్లో ఆర్థోపెడిక్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.అచ్యుతరావును శ్రీకాకుళం ప్రభుత్వ మెడికల్ కాలేజ్/జనరల్ హాస్పిటల్కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో, ఫిబ్రవరి 18న ఆయనను ఏలూరుకు బదిలీ చేస్తూ వచ్చిన ఆదేశాలను ప్రభుత్వం తాజాగా సవరించింది. డాక్టర్ అచ్యుతరావు చేసిన అభ్యర్థన మేరకు ఆయనను తిరిగి శ్రీకాకుళానికి నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ బదిలీకి సంబంధించి, ఆయన కంపల్సరీ వెయిట్కు అర్హులు కాదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## పహల్గాం మృతులకు జనసేన నివాళులు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23(వార్త):** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన దుర్మార్గమైన ఉగ్రవాద దాడిలో 28 మంది పర్యాటకులను హతమార్చిన దుశ్చర్యలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు నివాళిగా - జనసేన పతాకాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జండా ను పార్టీ నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో అవగతం చేసి, నివాళులు అర్పించారు. ఉగ్ర దాడిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది, మృతులకు సంతాపాన్ని తెలియజేస్తున్నాం. మూడు రోజులపాటు సంతాప కార్యమాలు నిర్వహించాలని జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారన్నారు. సాయంత్రం గంటలకు పార్టీ కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీని చేసి, నివాళులర్పించారు.



## ఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్తో గురుకులం ఒప్పందం




**పలాస, ఏప్రిల్ 23(వార్త):** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనకాపల్లి జిల్లా ఎంఎస్ ఈ టెక్నాలజీ సెంటర్ ఆంధ్రప్రదేశ్ డీజీఎం ప్రతాప్ రెడ్డి బుగ్గ గురుకుల విద్యాలయాన్ని బుధవారం తన వాళ్లతో సందర్శించారు. ఇందులో భాగంగా తల్లిదండ్రు ద్యార్థులు ఉపాధ్యాయులతో ఆయన అధునాతన శాస్త్ర కేతిక విషయాల గురించి చర్చించారు. మారుతున్న బిల్ యుగంలో విద్యార్థి దశ నుంచే వారికి శాస్త్ర కేతిక రంగాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. లజీ సెంటర్ నిర్వహిస్తున్న వివిధ సాంకేతిక శిక్షణా క్రమాల గురించి ఆయన విపులంగా వివరించారు. 50 లో భాగంగా ఈ యాడాది నుంచి గురుకుల విద్యా విద్యార్థులకు తమ సంస్థ ద్వారా సాంకేతిక శిక్షణ సున్నట్టు ప్రకటించారు పరస్పర అంగీకార ఒప్పందాన్ని కున్నారు. కార్యక్రమంలో భువనేశ్వర్, బెంగళూరు, ఖపట్నంకి చెందిన అనేకమంది యువ శాస్త్రవేత్తలుపాల్గొన్నారు. ముఖ్యంగా బెంగళూరుకు చెందిన యువ శాస్త్రవేత్త డాక్టర్. వాసు రోబోటిక్స్ మీద డ్రోన్స్ మీద కృత్రిమ మేధస్సు మీద ప్రత్యేకమైన ప్రత్యేకమైన ప్రజెంటేషన్ అందించారు.

నిజమైన రోబో విద్యార్థులకు చూపించి ఆరోప ద్వారా అనేక కార్యక్రమాలను చేయించారు. ఇది ప్రేక్షకులను అలరించింది. భువనేశ్వర్కు చెందిన యువ శాస్త్రవేత్త హర్షవర్ధన్ భౌతిక శాస్త్రానికి సంబంధించిన ఫేస్ డిటెక్టర్, న్యూటన్ గౌస్ సూత్రాలకు సంబంధించిన అధునాతన పరికరాలను పిల్లలకు ప్రత్యక్షంగా చూపించారు. విజ్ఞానోత్సవంలో భాగంగా ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రొఫెసర్ మురళీకృష్ణ నూతన సాంకేతిక పరికరాలు వాటి ఉపయోగాలు దేశ భవిష్యత్తుకు అవసరం గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో మానసికశాస్త్ర నిపుణులు డాక్టర్ మాకేనా సతీష్, గురుకుల విద్యాలయ వ్యవస్థాపక కింతల కృష్ణమూర్తి, పాఠశాల కరస్పాండెంట్ హెచ్ఎం అశోకవర్ధన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి

**పలాస, ఏప్రిల్ 23(వార్త):** పర్యావరణ రక్షణ కోసం తన వంతు కృషి చేస్తున్నానని పర్యావరణ ప్రేమికుడు, శ్రీశై యున రాష్ట్ర మెంబర్ బూర్ల కృష్ణంరాజు అన్నారు. బుధవారం కిస్టుపురం గ్రామంలో మొక్కలను నాటాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏట తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి లభించాలంటే విరివిరిగా మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని కోరారు. జీవితంలో మొక్కలు పెరిగితే మనకెంతో ఆత్మీయంగా ఉంటదని చెప్పారు. తాను చేపట్టిన పని పలువురికి ఆదర్శప్రాయంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. ఇప్పటివరకు తన కొడుకు 19 సంవత్సరాలు కాలంలో సుమోరా 600 మొక్కలు నాటాడు. ఈ కార్యక్రమంలో బి ఢిల్లీ, బూర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



**మెళియాపుట్టి, ఏప్రిల్ 23(వార్త):** మెళియాపుట్టిలోని షిరిడి సాయిబాబా ధ్యాన షిరిడి గిరి పై నిర్మాణం జరిగిన శిరిడి సాయిబాబా ధ్యాన నిలయంలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమంతో ప్రారంభమై నిత్యపూజ, అర్చనలు, హారతి, భక్తి గీతాలు ఆలాపన, పూజాది కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. అనంతరం సాయంత్రం భక్తి గీతాలు ఆలాపనతో పాటు తిరువీధి ఊరేగింపుతో పాటు కోలాటం తదితర పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలతోపాటు గ్రామస్తులు, భక్తులు, యువకులు, మహిళలు ప్రతి ఒక్కరు వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## పదో తరగతి ఫలితాలు మానసిక ఒత్తిడికి దారితీశాయా?

**-ఆత్మహత్య చేసుకున్న గురుగుబెల్లి రేవంత్**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 23(వార్త):** పదో తరగతి ఫలితాలు విడుదలైన అనంతరం, ఒక బాలుడు తన ప్రాణాలను తానే తీసుకోవడం అనే విషాద సంఘటన హడ్కో కాలనీలో చోటుచేసుకుంది. గురుగుబెల్లి రేవంత్ (16) అనే విద్యార్థి తాను ఆశించినంత మార్కులు రాకపోవడంతో మనస్తాపానికి గురై, ఇంట్లో తలుపులు వేసుకొని ఉరి వేసుకున్నాడు. ఈ సమయంలో ఆయన తల్లి బయట ఉండగా, తండ్రి రిమ్స్ హాస్పిటల్లో విధులకు హాజరై ఉన్నారు.

రేవంత్ తల్లి మాటల్లో కన్నీటి వెళ్ళగక్కే వేదన ఉట్టిపడుతోంది: "బాబూ నీకు ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి అన్నాను... కానీ నా మాటలు వినలేదు.." అని భగ్గుమంది. మిత్రులు, గురువులు, పొరుగు వారు చెబుతున్న సంగతులు ఒకే విధంగా ఉన్నాయి. రేవంత్ మంచివాడు, చదువులోనూ బాగానే ఉన్నాడు, కానీ ఒక్కసారి ఫలితాల్లో తక్కువ మార్కులు రావడం అలజడిని రేపింది.

ఇది ఒక కుటుంబానికి తిరిగిరాని నష్టం మాత్రమే కాదు, సమాజానికి కూడ ఒక హెచ్చరిక. విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, మార్కుల వల్ల జరిగే మానసిక వేదనపై మనం మనస్సు పెట్టాల్సిన సమయం ఇది. ఒక్కసారి ఫలితాలు తప్పుగా వచ్చినా జీవితం ఆగిపోదు అనే విషయాన్ని పిల్లలకు నూరిపోసే బాధ్యత ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, సమాజానిదీ. రేవంత్ మరణం కేవలం ఒక వ్యక్తిగత విషాదం కాదు, ఇది మానవత్వానికి ఒక పిలుపు. మన పిల్లలను ప్రేమతో, అర్థంతో, అంగీకారంతో నడిపించాల్సిన అవసరం ఎంతవారీగా ఉందో గుర్తుచేసే ఘటన.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
గురువారం 24 ఏప్రిల్ 2025


# శ్రీకాకుళం

## పహల్గామ్‌లో తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా : సీదిరి



**పలాస, ఏప్రిల్ 23(వార్త):** భారతదేశ మణిహారమైన జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో యాత్రికుల పై జరిగిన ఉగ్ర దాడిని మాజీ మంత్రి, వైసిపి నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి తన సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సందర్భాలలో తీవ్రవాదానికి వ్యతిరేకంగా మనందరం కలిసి కట్టుగా దేశ సమైక్యతను చాటాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

**మెళియాపుట్టి, ఏప్రిల్ 23(వార్త):** పదో తరగతి పరీక్ష ఫలితాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి అందరి మన్ననలు పొంది ఆణి ముత్యాలుగా కీర్తింపబడుతున్నారు. మండలంలో 14 పాఠశాలల నుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. కోసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నీలాపు జోత్స్న 591 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. పెద్ద పద్మాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన కె. శ్యామ్ సుందర్ 587 మార్పులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం సాధించగా, కొసమాల జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థిని సలాన అమృత 583 మార్కులు సాధించి తృతీయ స్థానం, చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. యశస్విని 581 మార్కులు, మెళియాపుట్టి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాలకు చెందిన పొట్నూరు దివ్య 579 మార్కులు సాధించి మొదట ఐదు స్థానాల్లో ఉన్నారు. అత్యధిక మార్కులు సాధించడం పట్ల పండడానికి చెందిన విద్యాశాఖ అధికారులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.


నీలాపు జోత్స్న 591









**మందస, ఏప్రిల్ 23(వార్త):** మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 571మార్కులుతో, 97 శాతం ఫలితాలతో విద్యార్థినులు విజయ దుందుభి మ్రోగించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ రఘు పాత్రుని వాసంతి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యా సంవత్సరంలో 36మంది విద్యార్దినిలు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా, 35మంది ఉత్తీర్ణత సాధించారు. బరాటం సౌమ్య అత్యధికంగా 571మార్కులు సాధించగా, ఉత్తీర్ణత చెందిన 35మందిలో 500 మార్కులు పైబడి 15 మంది, 400 మార్కులు పైబడి 18మంది విద్యార్థిను లున్నారు. ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయ సిబ్బంది బి.భాగ్యలక్ష్మీ, పి.భవానీ, ఎల్.లలితకుమారి, ఎం.ఇంద్రావతి, ఎస్.లావణ్య, ఎస్. మీనా, జి.సంతోషి, బి.భాగ్యలక్ష్మీ, పి.పావని, బి.అశ్వని, ఆర్.ఉమాసుందరి, కె.వీరమణిలతో పాటు విజయం సాధించిన ప్రతీ విద్యార్థినికి ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి అభినందనలు తెలిపారు.




## హరిపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని జోషితకు రాష్ట్ర ర్యాంక్

**మందస, ఏప్రిల్ 23(వార్త):** ఏపీ ఎస్ఎస్సీ ఫలితాల్లో మందస మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ హరిపురం విద్యార్థిని కాంచరాన జోషిత సత్తా చాటింది. 597మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపింది.

మండలంలోని మఖరజోల గ్రామానికి చెందిన కంచరాన మాధవరావు, లేపాక్షి దంపతుల కుమార్తె కంచరాన జోషిత 600 మార్కులకు 597మార్కులతో రాష్ట్ర ర్యాంకు సాధించింది. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని జోషితకు హెడ్మాస్టర్ జి.ఉమారాజు, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ కొంచాడ సురేష్ కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా కార్యదర్శి గున్న రమేష్ అభినందనలు తెలిపారు. ఇదే పాఠశాలకు చెందిన మరో 16మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా వారిని కూడా అందరికీ మిఠాయిలు తినిపించి, అభినందనలు తెలిపారు.




### శాంతినికేతన్ ప్రభంజనం

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 (వార్త):** పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థుల మార్కుల ప్రభంజనం సృష్టించారు. పి. తేజస్ 578, ( తండ్రి ఆటో డ్రైవర్) కరణ్ కుమార్ 550, ( తండ్రి మెకానిక్) ఎస్ ఇశాంత్ 539, ( మధ్యతరగతి కుటుంబం) డి. లాస్య 534, ( తండ్రి కూలి) కే జోష్నా 515 ( తండ్రి రైతు) అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు, విద్యార్థులను ఉద్దేశించి ఇదే విజయాన్ని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత విద్యను అభ్యసించి మంచి హోదాలో నిలబడాలని తెలియజేశారు, అనంతరం స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి , స్కూల్ సెక్రటరీ ఇందిరా రెడ్డి రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛనిచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కే.సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, శ్రీధర్, పద్మజ, శాంతి, రవి, యశోద,, జయలక్ష్మి,మీనా స్నేహ, సరోజిని, పార్వతి పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు


## సంతబొమ్మాళిలో 86 శాతంఉత్తీర్ణత

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 23(వార్త):** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సంతబొమ్మాళి మండలంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 13 పాఠశాలకు సంబంధించి మొత్తం 650 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 557 మంది పాసై, 93 మంది ఫెయిలయ్యారు. సంతబొమ్మాళి కస్తూరిబా గాంధీ విద్యాలయం, మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించారు. సంతబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కొన్న వసంత కుమార్ 589 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచారు. అలాగే దండు గోపాలపురం పాఠశాలలకు చెందిన చెక్క సమజ్ఞ 584 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. బోరుభద్ర పాఠశాల చెందిన పట్నాన మృదుల 581 మార్కులు సాధించారు. పాసైన విద్యార్థులను ఉపాధ్యాయులు స్వీట్ తినిపించి అభినందించారు.



### - శ్రీ సత్య సాయి విద్యా విహార్ ప్రభంజనం

**పలాస, ఏప్రిల్ 23(వార్త) :** రామకృష్ణాపురంలోని శ్రీ సత్య విద్యా విహార్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శ్రీ సత్య విద్యా ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశ్వరం మాట్లాడుతూ విద్యార్థులు బుధవారం ఎస్ఎస్సి ఫలితాల్లో కొంచాడా హైవేస్ గాంధీ 600 గాను 590, పి లక్ష్మి ధనుంజయ్ 589, ముట్టు గీతం రాజు 548, కోట్ని హాసిని 5 86, తలసు శ్రావణ్ 586, షావుకారి శ్రీనాథ్ 586 మార్కులు సాధించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. పలాస మండలంలోని, బ్రాహ్మణతర్లా - జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 112 మంది పరీక్షలు రాయగా 93 మంది ఉత్తీర్ణత అయ్యి 83శాతం ఫలితాలు సాధించగా, ఆంగ్ల మాధ్యమంలో శతశాతం ఫలితాలు వచ్చాయి. ఇందులో 25 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయి. జే. నిరోషా 585, సీహెచ్ హర్షిత -584, పి. బాలకృష్ణ-584, బి. హేమంత్ -581 , ఎస్. ప్రణీత్



సాయి -577, ఎస్. ప్రణతి -569, ఆర్. నారాయణ రావు-566, ఆర్. సుజాత-564, కే. శ్యామ్ సూర్య - 561, ఆర్జే. చైతన్య-561, జి. ఉదయ్ కుమార్-554, వి. ఢిల్లేశ్వర రావు-550 మార్కులతో టాపర్స్ గా నిలిచారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయు ఎస్వీ రమణా రావు, ఉపాధ్యాయ సిబ్బంది.. ఈశ్వర రావు, మధుబాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని, మెహర్ సుధా, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు.

### -560 మంది విద్యార్థుల ఉత్తీర్ణత

**మెళియాపుట్టి, ఏప్రిల్ 23(వార్త):** ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వివిధ పాఠశాలలకు చెందిన 560 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖధికారులు దేవేందర్ రావు, పద్మనాభములు తెలిపారు. బుధవారం నాడు ప్రభుత్వం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో మండలానికి సంబంధించి వివిధ పాఠశాలల నుండి అత్యధిక మార్కులు సాధించి అందరి మన్ననలు పొంది ఆణిముత్యాలుగా కీర్తింపబడుతున్నారు. దీనికి సంబంధించి మండలంలో 16 పాఠశాలల నుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. కోసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నీలాపు జోత్స్న 591 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. పెద్ద పద్మాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన కె. శ్యామ్ సుందర్ 587 మార్పులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం సాధించగా, కొసమాల జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థిని సలాన అమృత 583 మార్కులు సాధించి తృతీయ స్థానం, చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. యశస్విని 581 మార్కులు, మెళియాపుట్టి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాలకు చెందిన పొట్నూరు దివ్య 579 మార్కులు సాధించి మొదట ఐదు స్థానాల్లో ఉన్నారు. చాపర హై స్కూల్ కి సంబంధించి ఆర్. యశస్విని 581, శివ బారికో 574, పెద్ద లక్ష్మీపురం హై స్కూల్ నుండి చల్ల సుశాంత్ 542, ఓటుకుళ్ళ చాందిని 511, కరజాడ హై స్కూల్ నుండి బి. మహి 532, నడసంద్ర హై స్కూల్ నుండి రంజిత పండ 556, సుభానజెన్న 554, రవీంద్ర పాణిగ్రహి 500, కోసమాల హైస్కూల్ నుండి నీలాపు జోత్స్న 591, సలాన అమృత 583, నీలాపు హర్షవర్ధన్ 566, పెద్దమడి ఎం. ప్రీతి 566, కే. ఉషారాణి 551, జాడుపల్లి హైస్కూల్ నుండి సాయి నిఖిల్ 500, బందపల్లి ఆశ్రమ పాఠశాల నుండి ఎస్. పావని 542, ఐ. ఇందు 530, పి. ఉమ 500, పెద్ద పద్మాపురం హైస్కూల్ నుండి కే శ్యాంసుందర్ 587, పి. రాకేష్ 559, జి. నరేష్ 533, పెద్దమడి ఏపీ టీ డబ్ల్యూ ఆశ్రమ పాఠశాల నుండి ఎస్. జీవన్ పాల్ 545, కేజీబీవీ పాఠశాల నుండి వై. నందిని 568, నేలబొంతు ఆశ్రమ పాఠశాల నుండి ఎస్, గుణవతి 563, ఏ. హరీష్ 532, మెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పొట్నూరు దివ్య 579, రాజాన ఇంద్రజ 569 మార్కులు సాధించారని ఎంఈఓ దేవేంద్ర తెలియజేస్తూనే మండలంలో 16 పాఠశాలలకు సంబంధించి 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వీరిలో 560 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని దీంట్లో 440 మంది ప్రథమ శ్రేణిలోనూ 86 మంది ద్వితీయ శ్రేణిలోనూ 34 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలియజేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546